ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 168 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 26 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



# హైడ్రాకు మరింత బలగం

## 169 మందిని కేటాయిస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రభాత ఉదయం): చెరువులు, నాలాల పరిరక్షణెళి ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 169 మందిని హైడ్రా కోసం కేటాయించింది. ఇందులో సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులు కూడా ఉన్నారు. హైడ్రా బుల్డోజర్లు మూసీ వైపు దూసుకెళ్లనున్నాయి. ఈ వారాంతంలో మూసీ ఆక్రమణల కూల్చివేతలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. శని, ఆదివారాల్లో భారీగా మూసీ ఆక్రమణలను కూల్చివేయనున్నట్టు తెలుస్తోంది. ఆ రెండు రోజుల్లో కూల్చివేత లు పూర్తి చేసేలా హైడ్రా టార్గెట్ నిర్దేశిరచుకుంది. డే అండ్ నైట్ కూల్చివేతలు చేసేలా హైడ్రాకు అదనంగా

# ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం



**స్కిల్ లేకుండా డిగ్రీ పట్టాలతో రోడ్డెక్కుతున్న విద్యార్థులు**
**నాణ్యమైన విద్యను అందించడంలో కాలేజీలు విఫలం**
**గంజాయికి బానిసలుగా.. పెడ్లర్స్‌గా మారుతున్న యువత**
**ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి**
**బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రభాత ఉదయం): నాణ్యతలేని విద్యను బోధించే ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపును రద్దు చేయడంలో వెనకాడబోమని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులకు సబ్జక్టుపై కనీస పరిజ్ఞానం కూడా లేకుండా పట్టా పుచ్చుకుని వస్తున్నారని అన్నారు. ఇలాంటి వారికి ఉద్యోగాలు దొరకడం లేదని అన్నారు. స్కిల్స్ లేకుండా వస్తున్న విద్యార్థుల కారణంగా వారు ఎక్కడా రాణించలేక పోతున్నారని అన్నారు. అందుకే యువతకు స్కిల్స్ నేర్పే క్రమంలో స్కిల్ వర్సిటీని ప్రారంభించామని అన్నారు. దీనికి మహింద్రా కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అధినేతగా ఉంటారని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ ప్రారంభించి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్యా బుద్దులు నేర్చొని ఉపాధి అవకాశాలతో పేరు తీసుకురావాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతోందని ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్‌లా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. లా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు. విద్యాబోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా

..మిగతా 2లో


# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే

**లేకుంటే పార్లమెంట్ వేదికగా యుద్ధం తప్పదు.. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ**



జమ్మూ,సెప్టెంబర్ 25 (ప్రభాత ఉదయం): ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం నాడిక్కడ పార్టీ అభ్యర్థుల తరఫున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు

..మిగతా 2లో




# చిట్టినాయుడు ఉంటేనే.. కెసిఆర్ విలువ తెలుస్తుంది

## చేసింది చెప్పకోక పోవడం వల్లనే ఓడిపోయాం

**మళ్లీ రాష్ట్రంలో వచ్చేది మన ప్రభుత్వమే..**
**స్టేషన్ ఘనపూర్‌లో ఉప ఎన్నిక రావడం ఖాయం**
**హైడ్రా పేరుతో హైడ్రామాలు ఆడుతున్నారు**
**వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రభాత ఉదయం): ఓటమి కూడా మనకు మంచిదే.. గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది.. చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలుస్తుంది... ఆడ బిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి లగ్గం పక్కా చేస్తారు అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు తెలంగాణభవనలో వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుతం మనం సంధికాలంలో ఉన్నాం. ప్రతిపక్ష పాత్ర మనకు కొత్త. ఒక్క జిల్లా కమిటీలో మనం అనుకుంటే 8 వందల మందికి పదవులు ఇచ్చుకోవచ్చు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలు శాసిస్తోంది. 24 ఏళ్ల పార్టీ మనది. ఇంకా వందేళ్లు ఉండాలంటే మనం మరింత ధృడంగా తయారు కావాలి. వచ్చే మన ప్రభుత్వంలో వినయ్ భాస్కర్ మంత్రి అవుతారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. మనం చేసింది చెప్పుకోలేదు. కానీ వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారు. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారని అన్నారు. అసలు ముఖ్యమంత్రిని అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదని... ఈ విషయాన్ని ఆయన దోస్తులే తనకు చెప్పారన్నారు. లంకెబిందెలు ఉంటాయనుకున్నా అని అన్నాడని... లంకెబిందెల కోసం దొంగలు కదా వెతికేది అని కామెంట్స్ చేశారు. కొంతమంది పార్టీ నుంచి పోతే పోనివ్వాలని.. కుండ పగిలినా సరే కుక్క బుద్ది తెలుస్తుందన్నారు. పెద్ద పెద్ద నాయకులు మంచి మంచి పదవులు తీసుకొని పార్టీని వదిలి వెళ్లారన్నారు. మన వాళ్ల ఇళ్ల చుట్టు తిరిగి సిగ్గు లేకుండా కండువాలు కప్పి చేర్చుకున్నది ముఖ్యమంత్రి కాదా. మన ఎమ్మెల్యేలే కొట్టుకున్నారని శ్రీధర్ బాబు మాట్లాడుతున్నాడు. ఇజ్జత్, మానం ఉన్నోడు అట్ల మాట్లాడుతాడా? గాంధీ మా ఎమ్మెల్యే అయితే ఆయనకు కండువా కప్పిన దౌర్భాగ్యుడు ఎవరు? మీ ముఖ్యమంత్రి కాదా?

..మిగతా 2లో



శంకర్ సముద్రంను సందర్శించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

# ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు నీరు అందిస్తాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**శంకర సముద్రం పునరావాస సమస్యలు తీర్చి రిజర్వాయరు పెండింగ్ పనులు పూర్తి చేస్తాం**

కొత్తకోట,సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం)ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సంబంధిత శాసన సభ్యులతో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సందర్శించారు. అందులో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కానయపల్లి గ్రామంలో శంకర సముద్రం రిజర్వాయర్ ను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకొని వారం రోజుల్లో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా వనపర్తి జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర నీటి పారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, రాజీవ్ గాంధీ భీమా, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్ సాగర్, గట్టు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసి ఉమ్మడి జిల్లాకు సాగు నీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.అందులో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కానయపల్లి గ్రామంలో శంకర సముద్రం రిజర్వాయర్ ను పరిశీలించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనస భ్యులు జి . మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కొత్తకోట హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికి శంకర సముద్రం రిజర్వాయర్ ను చూపించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిజర్వాయర్ గురించి వివరిస్తూ శంకర సముద్రం రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించవచ్చుని, కానీ చిన్న చిన్న

..మిగతా 2లో

# తెలంగాణ, కర్ణాటక ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తాం

**ర్యాలంపాడు రిజర్వాయర్ కెపాసిటీ పెంచి, లీకులు మరమత్తులు చేయిస్తాం**
**ర్యాలంపాడు రిజర్వాయర్ పనులు పూర్తిచేసేలా కృషి చేస్తాం: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



ప్రాజెక్టుల పరిశీలన అనంతరం మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం)ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి భూములను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా గట్టు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన మంత్రులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గట్టు ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఓసారి ఎంపీగా వరుసగా ఎన్నికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా మంత్రిగా పనిచేసి జిల్లాపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జిగా ఉండి అప్పుడు కూడా ఈ ప్రాజెక్టులును పర్యటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వంలో అందరం కూడా ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు ఎంత వీలైతే అంత పనులను చేపట్టి పూర్తి చేయించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని తెలిపారు. బుధవారం ప్రత్యేకంగా జిల్లా మంత్రి, ఎంపీ, మరి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, రాష్ట్ర ఫైనాన్స్, ఇరిగేషన్ శాఖల అధిపతులతో కలసి క్షేత్రస్థాయిలో విషయాన్ని అవగాహన చేసుకుని పనులు వేగవంతం చేసి, కొత్త పనులు మంజూరు ఇవ్వడానికి బయలుదేరామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ పెండింగ్ లో ఉన్న పనులను గట్టు ప్రాజెక్టు పనులన్నింటినీ తూచా తప్పకుండా ప్రభుత్వం పూర్తి చేయడానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ర్యాలంపాడు రిజర్వాయర్ కెపాసిటీ పెంచడానికి, లీకులు మరమత్తులు చేసేందుకు తప్పనిసరిగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి చేస్తామని అన్నారు. టిఎంసి పైన పెంచడానికి అదనపు స్టోరేజ్ కెపాసిటీ సృష్టించడానికి ఆర్థిక వనరులను చూసుకొని డి పి ఆర్ సిద్ధం చేసి ముఖ్యమంత్రి ఆమోదంతో పనులు చేపడుతామని తెలిపారు. ఆలంపూర్ లో ఆర్డీఎస్ విషయం అదే విధంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ విషయంలో తప్పనిసరిగా చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గల ప్రాజెక్టులన్ని చిత్తశుద్ధితో వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... మహబూబ్ నగర్ జిల్లాలో కృష్ణానది ప్రారంభం నుండి జూరాల ప్రాజెక్టు వరకు ఉమ్మడి జిల్లా జూరాలపై ఆధారపడి ఉందని

..మిగతా 2లో

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# తెలంగాణ, కర్ణాటక ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తాం



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



ప్రాజెక్టుల పై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వివరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. జూరాలపై రెండు లక్షలు నెట్టెంపాడు పై రెండు లక్షలు బీమా ప్రాజెక్టు పై రెండు లక్షలు మొత్తం ఆరు లక్షల ఎకరాలు జూరాల కెపాసిటీ ఉండగా వర్షాకాలంలో రెండు నెలలలో రిజర్వాయర్ నిండని సమయంలో నీటి కరువు ఏర్పడుతుందని, అందుకొరకు గట్టు ఎత్తిపోతల లాంటి పథకాలు చేపట్టి పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామనన్నారు. కర్ణాటక పై ఆధారపడకుండా అన్ని ప్రాజెక్టులకు నీరు ఇచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. మన జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల పూర్తి కొరకు కృషి చేస్తారని తెలిపారు. నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ... గట్టు ఎత్తిపోతల పథకం పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పూర్తి చేయించేలా కృషి చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...గట్టు ఎత్తిపోతల పథకం1.36 టి ఎం సి లతో రూపొందించబడిందని ప్రస్తుతం జూరాల పై ఆధారపడకుండా గట్టు ఎత్తిపోతల పథకాలను విస్తరించి నీటి నిల్వ చేయడం ద్వారా తెలంగాణ కర్ణాటక ప్రాంతాలకు కూడా సాగునీరు అందించే అవకాశం ఉందని అన్నారు. నూతన టెక్నాలజీతో గట్టు ఎత్తిపోతల పథకంలో 15 టిఎంసిల నుండి 25 టిఎంసిల వరకు నీటిని నిలువ చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు తగు ప్రణాళిక సిద్ధం చేస్తారని తెలిపారు. అలాగే ర్యాలంపాడు రిజర్వాయర్ రెండు టీఎంసీల నుండి నాలుగు టిఎంసిలకు పెంచేందుకు వచ్చే ఏడాది వరకు పనులు పూర్తిచేసేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు టీఎంసీలు నుండి నాలుగు టిఎంసిల నీటి నిలువ జరిగితే రెండవ పంటకు కూడా అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఆర్థిక శాఖ, రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణారావు, ఈ ఎన్ సి అనిల్, అదనపు కలెక్టర్లు నరసింగరావు, శ్రీనివాసరావు, ఆర్డీవో రామచందర్, ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాకు మరింత బలగం

మొదటి పేజీ తరువాయి...

సిబ్బందిని ఏర్పాటు చేశారు. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. కాగా మూసీ నివాసితుల కోసం ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించింది. బుధవారం మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో మూసీ నివాసితుల ప్రాంతాలకు కలెక్టర్లు వెళ్లనున్నారు. మూసీ ఆక్రమణల వివరాల సేకరణను రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రారంభించారు. వారం రోజుల్లో ప్రజలను ఒప్పించి ఇళ్లను ఖాళీ చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హోదాను లాగేసుకుని ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హోదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హామీ ఇచ్చారు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా బయటి వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకే జమ్మూ కశ్మీరు నుంచి రాష్ట్ర హోదాను లాగివేశారని ఆయన ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్నంత వరకు బయటి వ్యక్తులు లబ్ది పొందుతారని, స్థానికులను పక్కనపెడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరును స్థానికులకు బదులుగా బయటి వ్యక్తులు నడిపించాలన్నది కేంద్రంలోని బిజెపి ఆలోచనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ మీ హక్కు.. మీ భవిష్యతు..అది లేకుండా జమ్మూ కశ్మీరు అభివృద్ధి సాధించలేదు అని రాహుల్ తెలిపారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఒక క్రమపద్ధతిలో దాడి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని, వారికి మార్గాన్ని సుగమం చేసేందుకు జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దును ఆయుధాలుగా కేంద్రం ఉపయోగించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మేక్ ఇన్ అదానీ కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. ఈ విధానం కింద అన్ని కాంట్రాక్టులను అదానీ కంపెనీకి కట్టబెడుతున్నారని రాహుల్ ఆరోపించారు. జమ్మూ కశీరుకు కేంద్ర స్థానమైన జమ్మూ వెన్నెముకను బిజెపి ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ విరగ్గొడుతున్నారని ఆయన ఆరోపించారు.

## ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం

మొదటి పేజీ తరువాయి...

రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్-సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న మహిళలు

## శ్రీకోటిలింగేశ్వరదత్త దేవస్థానము కొత్తకోట నందు ఆరుద్ర నక్షత్ర పూజలు

కొత్తకోట, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవస్థానములో బుధవారం శివుని జన్మనక్షత్రం ఆరుద్రనక్షత్రం సందర్భంగా శ్రీకోటిలింగేశ్వరస్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం వైభవంగా జరిగింది.భక్తులు స్వహస్తాలతో స్వామివారికి పదకొండు సార్లు అభిషేకం చేసుకొని భక్తి పారవశ్యంలో మునిగి పోయారు. పూజ అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు.

## చిట్టినాయుడు ఉంటేనే.. కెసిఆర్ విలువ తెలుస్తుంది

మొదటి పేజీ తరువాయి...

స్టేషన్ ఘన్‌పూర్‌లో బరాబర్ ఉపఎన్నిక వస్తది. తప్పకుండా మనమే గెలుస్తాం. చిట్టి నాయుడు, వాళ్ల అన్నదమ్ములు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. నీ బావమరది కంపెనీకి 2 కోట్లు లాభం ఉంటే రూ.1,137 కోట్ల పనులు ఎలా ఇచ్చావ్? ' అని ప్రశ్నించారు. 9 నెలలుగా రేవంత్ రెడ్డికి రక్షణకవచంలాగా బీజేపీ ఉందని ఆరోపించారు. గుజరాత్ మోడల్ ఫేక్ అని రాహుల్ గాంధీ అంటే గుజరాత్ మోడల్ బెస్ట్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. హైడ్రా అనే హైడ్రామా వరంగల్‌లో కూడా మొదలైతది అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో విచక్షణారహితంగా నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తున్న వైనంపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. హైడ్రా కూల్చివేతలతో ప్రభుత్వం అనాగరిక చర్యలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. చిన్న పిల్లలు పుస్తకాలు తీసుకుంటాం అంటే కూడా సమయం ఇవ్వకుండా అధికారులు మెడలు పట్టి బైటికి నెట్టేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. చిన్న పిల్లల కళ్లముందే వాళ్ల తల్లిదండ్రులు పెట్రోల్ పోసుకుంటే.. వేదశ్రీ అనే చిన్న పాప ఆ బాధను చెప్తుంటే మనసున్న ప్రతి ఒక్కరిని ఆ సంఘటన కలిచివేసిందన్నారు. కస్తూరిబాయి అనే మహిళ చెప్పుల దుకాణాన్ని బుల్డోజర్‌తో తీసి పారవేయటం అనేది మానవత్వం ఉన్న సర్కారు చేయాల్సిన పనేనా? అని ప్రశ్నించారు. సామాన్లు తీసుకుంటా అంటే కనీసం గర్భిణిలకు కూడా సమయం ఇవ్వారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒక్కటే అడుగుతున్న. ఈ ప్రభుత్వా నికి కనీసం మానవత్వం లేదా? అని సూటిగా నిలదీశారు. హైడ్రా బాధితులకు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా తెలంగాణ భవన్‌కు రండి. న్యాయపరంగా, మీకు మేము అండగా నిలుస్తం. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, లీగల్ సెల్ మీకు పూర్తి అండగా నిలుస్తుందని హైడ్రా బాధితులకు భరోసా నిచ్చారు. లక్షలు వెచ్చించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారి గతేంటని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయం కూడా వచ్చిందన్నారు. దీనికి సిఎం సమాధానం చెప్పాలన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలి ప్రజలమీద పడడం సబబు కాదన్నారు.

## బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తా

### అందుకే రాజకీయాలు వదులుకున్నా

### ప్రముఖ బిసి నేత ఆర్.కృష్ణయ్య వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రభాత ఉదయం): బీసీ ఉద్యమం బలోపేతానికే తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయబోతున్నట్లు చెప్పారు. అందుకే తాను రాజ్యసభను వదులుకున్నానని అన్నారు. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలన్నారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ పద్ధతుల్లో ఉద్యమం చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదు. బీసీల తరఫున చట్టసభల్లో ప్రశ్నించినా సమాధానం రాలేదు. ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్నా బీసీల గురించి ఆలోచించే ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. ప్రజా ఉద్యమం, బీసీ ఉద్యమమే నా కార్యాచరణ. రాజ్యాధికారంలో వాటాతో పాటు చట్టసభల్లో 50 శాతం సీట్లు ఇవ్వాలి. అసెంబ్లీ ఎన్నికల్లో 21 సీట్లు ఇచ్చారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలి. బీసీల కోసం చాలా త్యాగాలు చేయాల్సివస్తుంది. గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేయాలని కోరుతున్నాం. అన్ని పార్టీల వారు ఈ ఉద్యమంలోకి రావాలి. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే నా జీవిత లక్ష్యం. దీనికోసం ప్రతి బీసీ బిడ్డా పోరాడాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మరోవైపు ఆర్.కృష్ణయ్యను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిశారు. బీసీలకు న్యాయం జరగాలని.. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కృష్ణయ్యను ఆయన ఆహ్వానించారు.



నియోజకవర్గంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వివరిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు నీరు అందిస్తాం

మొదటి పేజీ తరువాయి...

సమస్యల వల్ల పూర్తి స్థాయిలో సాగు నీరు అందించలేక పోతున్నామని ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఇంటెక్ వెల్ లో బండను తొలగించి వెడల్పు చేస్తే ఎక్కువ నీటిని లిఫ్ట్ చేయవచ్చని తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ శంకర సముద్రం రిజర్వాయర్ లో కానాయపల్లి పునరావాస కేంద్రం సమస్య ప్రధానంగా ఉందని, వారు గొప్ప మనసుతో భూమి ఇచ్చి రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించారని తెలిపారు. 300 కుటుంబాలకు అన్ని వసతులతో పునరావాసం కల్పించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి వివరిస్తూ పునరావాస కేంద్రానికి 75 కోట్ల నిధులు అవసరం ఉన్నాయని అదేవిధంగా ఆనకట్టకు మరో 10 కోట్లు కేటాయిస్తే శంకర సముద్రం రిజర్వాయర్ పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వవచ్చని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా లోని పురోగతిలో ఉన్న, పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ భీమా సాగునీ టి ఎత్తిపోతల పథకం లోని శంకర సముద్రం పునరావాస సమస్యలను పరిష్కరిస్తామనీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి పునరావాస కేంద్ర ఏర్పాటుకు, సాగునీటి కాలువల నిర్మాణానికి ఎంత నిధులు ఖర్చు చేస్తే అదనంగా ఎంత ఆయకట్టు కు సాగునీరు అందించగలం అనేది పూర్తి నివేదికలను సిద్ధం చేసి వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి నీ ఆదేశించారు. నివేదికలు అందిన వెనువెంటనే నిధులను మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు, సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్ సి (జనరల్) అనిల్ కుమార్, ఎస్.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఈ కేశవ్ రావు, మధుసూదన్ రెడ్డి, డీ.ఈ ఎల్ల స్వామీ, ఏ.ఈ అఖిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు

### లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

### కేంద్రం ఇచ్చే ఆవాస్ యోజన ఇళ్లు పొందాలి

### రాజీవ్‌స్వగృహ ఇళ్లను వెంటనే వేలం వేయండి

### గృహనిర్మాణంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రభాత ఉదయం): దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని సూచించారు. గృహనిర్మాణశాఖపై సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ఠ సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా... అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. రాజీవ్ స్వగృహాలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండి వి.పి.గౌతమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా: ఎమ్మెల్యే కాలే యాదయ్య

## కాంగ్రెస్ పార్టీ డిగ్లరేషన్‌లో రేషన్ డీలర్లకు వేతనాలు హామీని నెరవేర్చలని ఎమ్మెల్యే కు వినతి

మొయినాబాద్ సెప్టెంబర్ 25 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లకు వేతనాలు కమిషన్ తో పాటు వివిధ సమస్యలపై ప్రభుత్వం పరిష్కరించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు నియోజకవర్గంలోని రేషన్ డీలర్లు వినతిపత్రం ద్వారా బుధవారం ఆయను కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య ని కలిసి కాంగ్రెస్ పార్టీ చేసిన మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రేషన్ డీలర్లకు గౌరవ వేతనం కమిషన్ పెంపు వివిధ సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ... డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని నియోజకవర్గంలోని ఆయా మండలాల రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు . వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి సత్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై భానుచందర్ గౌడ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జిల్లా కార్యదర్శి ఎం డి రఫిక్ విజయ్ సూర్య కృష్ణ సంధి యాదయ్య వీరస్వామి గౌడ్ ప్రతాప్ నర్సింహారెడ్డి మొయినాబాద్ మండల కోశాధికారి యాదయ్య యాదవ్, మొయినాబాద్, చేవెళ్ల ఆయా మండలాల డీలర్లు పాల్గొన్నారు.



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు



## మూసి పరివాహక ప్రాంతంలో సర్వే ప్రారంభం

బుద్వేల్, సెప్టెంబర్25(ప్రభాత ఉదయం): అత్తాపూర్ బ్రిడ్జి నుంచి బాపు ఘాట్ బ్రిడ్జి వరకు మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న అక్రమ నిర్మాణాలపై బుధవారం సర్వే నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ నేతృత్వంలో మూడు బృందాలుగా ఏర్పడిన అధికారులు ఈ సర్వేలో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి , తహసిల్దార్ బి రాములు, డిప్యూటీ తహసిల్దార్ క్రాంతి కుమార్ లు మూడు బృందాలుగా ఏర్పడి మిగతా విభాగాల అధికారులతో కలిసి సర్వే చేశారు. మూసీ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలకు ఏమైనా కాగితాలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ స్థలాలను ఖాళీ చేయాలని సూచించారు.



మూసి పరివాహక ప్రాంతంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ నేతృత్వంలో కొనసాగుతున్న సర్వే



హైదర్ గూడ చౌరస్తాలో పండిత్ దీన్ దయాల్ చిత్రపటానికి పుష్పాంజలి బిజెపి నాయకులు

## పండిత్ దీన్ దయాల్ ఆశయాల కోసం కృషి చేయాలి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం) పండిత్ దీన్ దయాల్ ఆశయాల కోసం కృషి చేయాలని బిజెపి నాయకులు అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ చౌరస్తాలో అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు షాబాద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ 108 వ జయంతి కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1951 లో భారతీయ జన సంఘ్ పార్టీ ను స్థాపించినపుడు ఆర్ఎస్ఎస్ దీనదయాల్ ని ఆ పార్టీ కి రెండవ స్థానంలో ఉంచింది. దీన దయాల్ ఉపాధ్యాయ సమగ్ర మానవతావాదం సిద్ధాంతంతో ప్రసిద్ధి చెందారు. పండిత్ దీన్ దయాల్ 1942 నుండి రాష్ట్రీయ స్వయంసేవక్ జీవితకాల ప్రచారక్ గా, 1955 ఉత్తరప్రదేశ్ కు ఉమ్మడి ప్రాంత ప్రచారంగా పనిచేశారు. హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడానికి నెలవారి ధర్మ ప్రచురణను వారపత్రికలు పాంచజన్య, స్వదేశ్ దినపత్రికను ప్రారంభించారు. 1967 వ సంవత్సరంలో భారతీయ జనసంఘ 10వ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మొఘల్ సరాయి రైల్వే స్టేషన్ లో పండిత్ దీన్ దయాల్ అనుమానస్పద మృతి ఇప్పటికీ మిస్టరీ గానే మిగిలిపోయిందన్నారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా సభ్యత్వము కో కన్వీనర్ మోంగ్ర కొమురయ్య , రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ లు మాట్లాడుతూ... ప్రతి బూతులో 200 కు పైగా సభ్యత్వం తప్పకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోంగ్ర నర్సింహా, పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, సులిగే వెంకటేష్, నల్లింగ్ రమేష్, కాకులారం కృష్ణ, కే. కిరణ్ చారి, బీ. సిద్దేశ్వర్, యం.గౌరీశంకర్, ముఖేష్ బిరాదర్, మ్యాడం రాము, తాటి రాజు, యం. శ్రీకాంత్ చారి, బీస భరత్, పి. సుధాకర్ రెడ్డి, ఎస్. శేఖర్, కే. బాలకృష్ణ, పి. అనిల్, ఎస్. శ్రీనివాస్, ప్రవీణ్, ముత్యంరెడ్డి, సుధాకర్, సురేష్ భాటి, యువకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైడ్రాను పేద ప్రజలపైకి ప్రయోగిస్తే అడ్డుకుంటాం: చిటికెల వెంకటయ్య



శంషాబాద్, సెప్టెంబర్ 25( ప్రభాత ఉదయం) చెరువులు కాలువలు పరిరక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రాను పేద ప్రజలపై ప్రయోగిస్తే భారతీయ జనతా పార్టీ అడ్డుకుంటుందని శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య హెచ్చరించారు. గత అనేక సంవత్సరాలుగా చెరువులను శిఖం భూములను ఆక్రమించి అనేకమంది గృహ నిర్మాణాలు చేసుకున్నారని వాటిని తొలగించే ముందు పేద ప్రజలకు తగిన ప్రత్యామ్నాయం చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంతకాలం కాంగ్రెస్. టీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి అనేక మందికి అక్రమంగా అనుమతులు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు ఉండడంతో పేద ప్రజలు ఇల్లన్ ఖరీదు చేసి వాటిలో నివాసం ఉంటున్నారని చిటికెల వెంకటయ్య వివరించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి. అమాయకులైన నిరుపేద ప్రజలకు విక్రయించిన వారిని వదిలిపెట్టి అందుకు సహకరించిన అధికారులను సైతం వదిలిపెట్టి ఇళ్లను కూల్చివేయడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యల వలన నష్టపోతున్న వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించి ఆ తర్వాత కూల్చివేయాలని చిటికెల వెంకటయ్య సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే పాతబస్తీలో ఓవైసీ సోదరులు చెరువులో నిర్మించిన డిమాండ్ చేశారు. హైడ్రా చేస్తున్న పని మంచిదే అయినప్పటికీ దానివలన పేద ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అనేక సంవత్సరాలుగా ఆ ఇళ్లల్లో స్థిర నివాసం ఉంటున్న వారికి ప్రత్యామ్నాయక్ చూపించిన తర్వాత కూల్చివేయాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు.



అత్తాపూర్ రెడ్డి బస్తిలో డ్రైనేజీ సమస్య జలమండలి డిజిఎం జోహార్ కు వివరిస్తున్న బిజెపి నాయకులు

## అత్తాపూర్ రెడ్డి బస్తీ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

### బీజేవైఎం నాయకులు మిద్దెల ఉపేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం) అత్తాపూర్ రెడ్డి బస్తీ పోచమ్మ దేవాలయం సమీపంలో గత కొంత కాలంగా డ్రైనేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీజేవైఎం నాయకులు మిద్దెల ఉపేందర్ రెడ్డి స్థానిక బస్తీ వాసులతో జలమండలి డి.జి.ఎం. ఖాజా జోహార్ అలీ ని కలిసి సమస్యను దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం క్షేత్రస్థాయిలో డ్రైనేజీ సమస్యను పరిశీలించిన డీజీఎం జోహార్ అధ్యయనం చేసి త్వరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అత్తాపూర్ సెక్షన్ మేనేజర్ వినాయక్, సిబ్బంది చెన్నయ్య, స్థానికులు మల్లారెడ్డి, కాంతారెడ్డి, యాదిరెడ్డి,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




రక్త దానం చేస్తున్న విద్యార్థులు

## వ్యవసాయ కళాశాలలో రక్తదాన శిబిరం

బుద్వేల్, సెప్టెంబర్25(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల, జాతీయ సేవా పథకం విభాగం, రోటరీ క్లబ్, ఎం ఎన్ జె కాన్సర్ ఆసుపత్రి సంయుక్తంగా బుధవారం యూనివర్సిటీ హెల్త్ సెంటర్ లో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామి రెడ్డి రక్తదానం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ, పెద్దలు, పిల్లలు చేసే రక్తదానం ద్వారా ఎందరికో పునర్జన్మను ప్రసాదించినవారౌతారన్నారు. . ఈ కార్యక్రమంలో వర్సిటీ డి.ఎస్.ఏ డాక్టర్ జెల్లా సత్యనారాయణ, రోటరీ క్లబ్ చైర్మన్ డాక్టర్ ఎం. రామ్ ప్రసాద్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ జగదీశ్వర్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేందర్ రెడ్డి, డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డాక్టర్ వి. అనిత, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ జమునరాణి, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ అరుణ, ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ సి. పద్మవేణి, ఆఫీసర్ ఇన్చార్జ్ హెల్త్ సెంటర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 87 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు



గౌహతి మేయర్ చాంబర్ లో రాజేంద్రనగర్ కార్పొటర్ పి. అర్చన

## అస్సాం గౌహతి స్టడీ టూర్‌కి వెళ్లిన రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి.అర్చన

బుద్వేల్, సెప్టెంబర్25(ప్రభాత ఉదయం): అస్సాం గౌహతి ప్రాంతంలో గల రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను అధ్యయనం చేయడానికి జీహెచ్ఎంసీ కి చెందిన పలువురు కార్పొరేటర్లు ఆ ప్రాంతానికి వెళ్లారు. బుధవారం అస్సాం రాష్ట్రంలోని గౌహతి మేయర్ చాంబర్ ను రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి అర్చన సందర్శించారు. గౌహతి లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఆమె పరిశీలించారు. స్టడీ టూర్ అనంతరం నగరంలో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ కాలువల అభివృద్ధి కోసం పలు సూచనలు చేయనున్నారు.



జలమండలి డిజిఎం జోహార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీధర్

## శివరాంపల్లి శివాజీ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి: వై శ్రీధర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి శివాజీ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి లో జలమండలి డిజిఎమ్ జోహార్ ను కలిసి బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. కాలనీ లో 30 సంవత్సరాల క్రితం వేసిన పైప్లైన్లతో సామర్థ్యం సరిపోకపోవడంతో రోడ్లపై డ్రైనేజీ పొంగిపొర్లుతుందని దీంతో స్థానిక ప్రజలు దుర్వాసన, దోమల బెడద తో అనారోగ్యాలకు గురవుతున్నారని డీజీఎం జోహార్ కు వివరించారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించడానికి కొత్త డ్రైనేజీ లైన్ వేయాలని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ జలమండలి డిజిఎం జోహార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యాదగిరి, సాయిలు, స్వప్న, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జంట జలాశయాలకు పోటెత్తిన వరద

### ఉస్మాన్ సాగర్ 2 గేట్లు, హిమాయత్ సాగర్ ఒక గేట్ ఎత్తివేత



గండిపేట్,సెప్టెంబర్ 25 (ప్రభాత ఉదయం) ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ చెరువులకు వరద నీరు వచ్చి చేరుతోంది.బుధవారం వీటి గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.ఉస్మాన్ సాగర్ రెండు గేట్లు, ఎత్తి 242 క్యూసెక్కులు,హిమాయత్ సాగర్ ఒక గేటును ఒక అడుగు ఎత్తి 348 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు జంట జలాశయాల జలమండలి డీజీఎం నరహరి తెలిపారు. ఈ రిజర్వాయర్లు పూర్తిగా నిండి నిండు కుండలను తలపిస్తున్నాయి. హిమాయత్ సాగర్ పూర్తి నీటిమట్టం 1,764 అడుగులు కాగా,ప్రస్తుత నీటిమట్టం 1,762 అడుగులుగా ఉంది.ఉస్మాన్ సాగర్ పూర్తి నీటిమట్టం 1,790 అడుగులు కాగా,ప్రస్తుతం 1789.9 అడుగులుగా ఉంది.దీంతో లోతట్టు ప్రాంతాలు,మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

## రాజేంద్రనగర్‌లో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108వ జయంతి

పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108వ జయంతిని బుధవారం రాజేంద్రనగర్ లో బీజేపీ నాయకులు చేపట్టారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది. జనసంఘ్ వ్యవస్థాపకులు, మానవతా వాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి, దేశం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి పండిత్ దీన్ దయాళ్ 108 వ జయంతి సందర్భం గా వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ , మక్తల్ అసెంబ్లీ ఇంఛార్జి బొక్కా బాల్ రెడ్డి. రైల్వే బోర్డు మెంబర్ జోగి రవి. జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కోరని క్రాంతి. బీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సులిగె వెంకటేష్, నాయకులు బండారి బాలకృష్ణ, రవీందర్ పవన్ రాజ్, ఈ. వేణు గోపాల్. ప్రకాష్ కిరణ్ పెంటయ్య .జ్ఞానేశ్వర్. డి యాదాగిరి. తదితరులు పాల్గొన్నారు



పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

ప్రభాత ఉదయం

# మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్
### ఆక్రమణదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
### బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం) మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినందున మూసీ పరివాహక ప్రాంతంలోని అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కేటాయించేందుకు వివరాలు సేకరించాలని మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే వారికి భరోసా కల్పించేందుకు అధికారులు వారికి నచ్చ చెప్పాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం రాజేంద్రనగర్ మండల రెవెన్యూ కార్యాలయం లో మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధి, ఆక్రమ నిర్మాణాల తొలగింపు పై జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ... జిల్లాలోని గండిపేట్, రాజేందర్ నగర్ మండలాల్లోని మూసీ పరివాహక ప్రాంతాలలో 332 ఆక్రమ నిర్మాణాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. గండిపేట్ మండలం లో 32 నిర్మాణాలు, రాజేంద్రనగర్ మండలంలో 300 నిర్మాణాలు, మూసీ నది పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామని, మొత్తం 332 నిర్మాణాలను తొలగించవలసి ఉన్నాయని తెలిపారు. వారికి మరొకచోట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడం జరుగుతుందనన్నారు. మొదటగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి, మూసీ పరివాహక ప్రాంతంలో ఆక్రమ నిర్మాణాల్లో ఉంటున్న వారికి ఎప్పటికైనా ఈ ఆక్రమ నిర్మాణాలు ఉండవని వారికి శాశ్వత నిర్మాణాలు గల ఇళ్ళు డబ్బులు బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వనున్నట్లు అధికారులు నచ్చేజెప్పాలని సూచించారు. ఈ టీములలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, సర్వే డిపార్ట్మెంట్ ఇతర సిబ్బంది 8 నుండి 10 మంది టీములుగా వెళ్లి ఇంటి యజమానికి సంబంధించిన ఆధార్ కార్డు, ఇంటికి సంబంధించి పేపర్లు, కరెంట్ బిల్స్, అనుమతులు తదితర డాటాను సేకరించాలని సూచించారు. ఇప్పుడు ఉంటున్న ఇళ్ళు వరదల ముప్పు ఉంటుందని, ఎప్పటికైనా నివాసాలకు అనువుగా ఉండదని వారికి తెలియజేయాలని అన్నారు. వీరికి ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ డ్రా ను వారి చేతనే తీయించడం జరుగుతుందని, ఖాళీ చేయించు సమయంలో రవాణా ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందని విషయం వారికి తెలియ జేయాలని కలెక్టర్ వివరించారు. బృందాలు తమ పరిధిలో కేటాయించిన ప్రాంతంలోని ఆక్రమణదారులను పిలిచి వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని నచ్చజెప్పాలని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసాలు కమర్షియల్ ఆక్రమణలు ఏ మేరకు ఉన్నాయో వివరాలు సేకరించాలని అన్నారు. పోలీస్ శాఖ నుండి సరైన సహకారం కల్పించాలని పోలీస్ వారికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్, మూసీ రివర్ డెవలప్మెంట్ అథారిటీ జాయింట్ ఎండి గౌతమి, రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్, మూసీ రివర్ డెవలపర్ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే కమిషనర్ రవికుమార్, నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, రాజేంద్రనగర్ మండలం తహసిల్దార్ బొమ్మ రాములు, విద్యుత్ రాజేంద్రనగర్ సబ్ డివిజన్ ఏడిఈ సత్యనారాయణ, నాలుగు బృందాలు డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మూసి ఆక్రమణలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ శశాంక్



మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్ దశరథ్

## సంపూర్ణ పారిశుధ్యంలో ప్రజలు భాగస్వాములు కావాలి

### మున్సిపల్ కమిషనర్ దశరథ్
### గద్వాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాని ప్రారంభించిన మున్సిపల్ కమీషనర్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం)ప్రజలు స్వచ్ఛందంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలబడాలని గద్వాల మున్సిపల్ కమిషనర్ దశరథ్ అన్నారు. బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ సహకారంతో జరుగుతున్న స్వచ్ఛతహి సేవ కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ దశరథ్ ప్రారంభించారు. గద్వాల పట్టణంలోని దౌదర్ పల్లిలో జివిపి పాయింట్, సంగాల పార్కు వద్ద ఈ కార్యక్రమంలో భాగంగా.. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య పనులను చేపట్టారు. సంగాల పార్కు వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమీషనర్ దశరథ్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అందుకోసం ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు అన్నింటిని పరిశుద్ధంతో వాటిని శుభ్రపరచాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు కోనోకార్పస్ చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



తన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న అనుశ్రీ

## ఘనంగా బంజారా నాయకుడు సభావత్ హనుమంతు కూతురు అనుశ్రీ జన్మదిన వేడుకలు

శంషాబాద్, సెప్టెంబరు 25 (ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ లోబంజారా సంఘం రాష్ట్ర నాయకుడు సభావత్ హనుమంతు కూతురు అను శ్రీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.బుధవారం అనుశ్రీ జన్మదినం సందర్భంగా హనుమంతు మిత్రులు, బంధువులు శ్రేయోభిలాషులు వేడుకలకు హాజరై ఆశీర్వదించారు. అనుశ్రీని ఆశీర్వదించిన వారిలో అడిషనల్ పోలీస్ కమిషనర్ రామచంద్రుడు, ఏసీపీ బాలాజీ నాయక్,శ్రీధర్ తదితరులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతు మిత్రులు ఎస్.కె.నజీర్, మూల రమేష్ గౌడ్, నరేష్ కుమార్ గౌడ్, ఎండీ.వాజిద్, డి.వెంకటేష్, హరీష్ కుమార్, బి.సుదర్శన్, మాజీవైస్ ఎంపీపీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని సన్మానించిన రాచాల యుగంధర్ గౌడ్

కొత్తకోట, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం) రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు రాచాల యుగంధర్ గౌడ్ సన్మానించారు. బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని శంకరసముద్రం రిజర్వాయర్ ను పరిశీలించడానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు జి.మధుసూధన్ రెడ్డి, మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తదితరులు కానాయపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా రాచాల కొత్తకోటలో హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఎనిమిదేళ్లుగా కానాయపల్లి శంకర సముద్రం భూనిర్వాసితులకు న్యాయం చేయాలని ఎన్నో ఉద్యమాలు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చొరవతో నేడు పరిశీలించడానికి మంత్రులు ఇక్కడికి వచ్చారని, త్వరలోనే నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు.



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు రాచాల యుగంధర్ గౌడ్



వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

## ధరూర్ మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం)ధరూర్ మండంలోని పలు గ్రామాల్లో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను బుధవారం శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఏపిసి రఘునందన్, అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి ఆదేశాల మేరకు బుధవారం కేవికే పాలెం శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ సిబ్బంది ధరూర్,ర్యాలంపాడు గ్రామాలలో ఈ బృందం సభ్యులు పర్యటించి దెబ్బతిన్న పత్తి, వరి, పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు , సలహాలు అందించారు. భారీ వర్షాలకు అధిక తేమ వలన పంటలకు నష్టం జరుగుతున్నందున చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ధరూరు గ్రామంలో ఆముదంలో దాసరి పురుగు నివారాణకు ఇమామైక్టిన్ ఎకరానికి 200 లీటర్ల మందు. ద్రావణం తప్పనిసరిగా పిచికారి చేయాలన్నారు. వరిలో ఆకు ముడతకు నివారణకు సైఫర్ మెసిసిన్ మందును నీటిలో పిచికారి చేసుకోవాలన్నారు. పత్తిపంటలో కాయ తొలుచు పురుగుల ఉధృతి ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం వాటి ఉధృతి తగ్గి రసం పీల్చే పురుగు అధికమై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రసం పీల్చే పురుగుల నివారణకు సకాలంలో వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మందులు వాడటం ద్వారా నివారించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమములో శాస్త్ర వేత్తలు డాక్టర్ ఎన్.నళిని, డాక్టర్ కే. సాదయ్య, డాక్టర్ జిమ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎం శంకర్, డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శక్రియా నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీత లక్ష్మి, మండల వ్యవసాయాధికారి శ్రీలత, వ్యవసాయ విస్తీర్ణాధికారులు రంగారెడ్డి, రోహిత్, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

## అధిక వర్షాలకు దెబ్బతిన పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేతలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రధాత ఉదయం)పాలెంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్ర వేత్తలు బుధవారం గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో పంట పొలాలను సందర్శించారు. ఇందులో భాగంగా పత్తి , కంది పంటలను శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు తీసుకొన వలసిన జాగ్రతలు రైతులకు సూచించారు. కంది లో ఆకుముడత , పచ్చ పురుగు సోకిందని, దీనికి క్లోరోపైరిఫాస్ ఎకరానికి 500 మి.లీ పిచికారి చేయవలసినదిగా రైతులు సూచించారు.ఈ కార్యక్రమములో శాస్త్ర వేత్తలు డాక్టర్ ఎన్.నందిని, డాక్టర్ కే. సాదయ్య, డాక్టర్ జిమ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎం శంకర్, డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శక్రియా నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీత లక్ష్మి, మండల వ్యవసాయాధికారి ప్రతాప్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణధికారి హిందుజా, గ్రామ రైతులు పాల్గొనారు.

## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల కోసం ముందుకు సాగాలి: కౌన్సిలర్ కొమ్ముభరత్ భూషణ్

కొత్తకోట, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం) ఆర్థికవేత్త తత్వవేత్త, పాతికేయుడు.. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల కోసం పని చేయాల్సిన అవసరం ఉందని బిజెపి నాయకులు, కౌన్సిలర్ కొమ్ముభరత్ భూషణ్, సబిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం దీన్ దయాల్ జయంతిని పురస్కరించుకొని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని పట్టణ చౌరస్తాలో దీన్ దయాల్ చిత్రపటానికి బిజెపి నాయకులు పూల మాల లేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దీన్ దయాల్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. కౌన్సిలర్ కొమ్ముభరత్ భూషణ్, సబిరెడ్డి వెంకటరెడ్డి. దాబా శీను,శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం,బాలస్వామి, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, గందు రవీందర్ గౌడ్, నాగరాజ్, మన్యం, లెమన్ శీను, బాలు, కొమ్ము సురేష్, తిరుపతి సాగర్, రఘు రెడ్డి, బూత్అధ్యక్షులు వెంకటేష్, హరి యాదవ్ పాల్గొన్నారు.



దీన్ దయాల్ చిత్రపటానికి పుష్పాంజలు కట్టిస్తున్న బిజెపి నాయకులు



తమ గ్రామ చెరువు సమస్యపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ ఎం భీమ్ రెడ్డి

## రామకృష్ణాపురం గ్రామ ఊర చెరువు సమస్యను పరిష్కరించాలని మంత్రికి వినతి

కొత్తకోట, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామ ఊర చెరువు సమస్య పరిష్కరించాలని గ్రామం మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి కోరారు. బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో శంకరా సముద్రం పర్యటనలో భాగంగా విచ్చేసిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి , వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్ మూలమల్ల భీమిరెడ్డి శాలువాతో సత్కరించారు. ఊర చెరువు ఊరికి ఆనుకొని ఉండటం వల్ల ఇండ్లలోనికి నీటి ఊట వస్తున్నందని దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆయన వివరించారు.ఈ విషయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సమస్యను వివరించి నీటి ఊట రాకుండా గైడ్ వాల్ , ప్రొటెక్షన్ వాల్ చేయుటకు కృషి చేస్తానని ఆమె ఇచ్చారని ఆయన తెలిపారు.

## పోక్సో కేసు నమోదు

### ముగ్గురు వ్యక్తులు రిమాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రభాత ఉదయం)ఓ మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న కేసులో ముగ్గురు నిందితులపై పోక్సోకేసు, ఎస్ సి, ఎస్ టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు కేటిదొడ్డి ఎస్సై బి.శ్రీనివాసులు బుధవారం తెలిపారు. కేటిదొడ్డి మండలానికి చెందిన మైనర్ బాలికను అదే మండలానికి ముగ్గురు యువకులు లైంగికంగా వేధింపులకు పాల్పడటంతో మనస్థాపం చెందిన మైనర్ బాలిక ఈనెల 12న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆ బాలిక చికిత్స పొందుతూ ఈనెల 20న మృతి చెందింది. బాలిక ఆత్మహత్యకు లైంగిక వేధింపులే కావడంతో.., బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితులపై పోక్సో చట్టం, ఎస్సి ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం రిమాండ్కు తరలించారు.

# దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం



సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



పండిత్ దీన్ దయాల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న బిజెపి నాయకులు

### బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబేద్కర్
### అమెరికాలో రాహుల్గాంధీ చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్

మొయినాబాద్ సెప్టెంబరు25 (ప్రభాత ఉదయం) దేశంలోని దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబేద్కర్ ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందారని తమ ప్రభుత్వం రాగానే రిజర్వేషన్లను ఎత్తివేయడం జరుగుతుందని అమెరికాలో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పిన వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పెద్దలు పార్లమెంటు ఎన్నికల సమయంలో బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎత్తివేస్తారని భయంకరమైన ప్రకటనలు చేశారని ఆరోపించారు. తీరా ఇటీవల అమెరికాలో రాహుల్ గాంధీ తమ ప్రభుత్వం వస్తే భారతదేశంలో దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందారని రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎత్తివేస్తామని ప్రకటించడంపై కాంగ్రెస్ నాయకులు స్పందించాలని డిమాండ్ చేశారు. విభిన్న ప్రాంతాలు, బాషలు కలిగిన దేశంలో అందరికి సమాన హక్కులు కలగాలని ఉద్దేశంతో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారని గుర్తుచేశారు. ఆయనను ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించిన కాంగ్రెస్ పార్టీ బీజేపీ పై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. స్వయంగా తమ నేత రిజర్వేషన్లను ఎత్తివేయడం జరుగుతుందని ప్రకటించిన తరువాత కూడా కాంగ్రెస్ పార్టీలోని దళిత నేతలు ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. వాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర శాఖ అధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను విస్మరించిందని ఆరోపిం చారు. నామినెటెడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో దళితులకు సముచిత న్యాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన స్పీకర్ ఈ విషయం లో ఎందుకు స్పందించడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, కంజర్ల ప్రకాష్, ఎస్సీ మోర్చ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, కార్యదర్శి అం తంగారి నర్సింగ్రావు, నాయకులు పురుషోత్తం, రవి, ప్రతాప్, రమేష్, పద్మ, మనోహర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.